క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి -రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసే ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కార్యదర్శి కె.ధనుంజయ రెడ్డి (ఐఎఎస్)ని ఎపి డిఎస్‌సి కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగుల జెఎసి రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, జిల్లా కన్వీనర్ షేక్ ఖాదర్‌బాషా వ జ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో వారు ఆయన్ను కలిసి కలిసి పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ రాకముందే కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి రెగ్యులర్ ఉద్యోగ నియామక పత్రాలు సత్వరం చేయాలని కోరారు.

పూలమొక్క అందజేస్తున్న జెఎసి నాయకులు

అంగన్వాడీల రాస్తారోకో

రాయచోటి : మాసాపేట అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్వాడీలు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 36వ రోజుకు చేరుకుంది. వై ఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగించారు. రాయచోటి పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. నెత్తి, నోరు కొట్టుకుని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

- **నెత్తి, నోరు కొట్టుకుంటూ ఆందోళన**
- **36వ రోజూ కొనసాగిన సమ్మె**

బి.కొత్తకోట : తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 36వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా బి.కొత్తకోట పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నోటిపై చెయ్యి వేసుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో తాము విధులు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం అన్నిరకాల ధరలు అమాంతం పెరిగిపోయాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. **రాయచోటి టౌన్ :** సమ్మె 36 వ రోజున మంగళవారం మాసాపేట హైలెట్ బ్రిడ్జి వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర అంగన్వాడీలు రాస్తారోకో చేస్తూ నిరసనతెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు మాట్లాడుతూ సిఎం జగన్ తెలంగాణ కన్నా అధికవేతనాలిస్తామని అక్క, చెల్లెమ్మలు అంటూ మోసం చేసి ఓట్లు వేయించుకుని మోసం చేశారన్నారు. ఇప్పుడు ఉద్యోగాల తొలగిస్తామంటూ అంగన్వాడీలను బెదిరిస్తున్నారని చెప్పారు. రిటైర్మెంట్ బెనిఫిట్, పెండింగ్ వేతనాలు, బిల్లులు ఇవ్వలేదని వాపోయారు. వేతనాలు పెంచేది లేదని ముందు విధుల్లో చేరాలని జూలైలో వేతనాలు పెంచుతామని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. పండగ రోజు కూడా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు కొనసాగాయని రేపటి నుంచి సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి డి. భాగ్య లక్ష్మి , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. నాగమణి ఎ. అరుణ సీనియర్ నాయకులు విజయమ్మ ఐయఫ్ టీయూ నాయకురాలు మస్రూన్ బి , సబీనా రమీజా రాధ ఇందిరమ్మ, సుహాసిని,మజహర్ కల్పలత, ఓబులమ్మ, పాల్గొన్నారు.

బి.కొత్తకోట : నోరు మూసుకుని నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం, స్మృతివనం ప్రారంభోత్సవానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కనీవిని ఎరుగని విధంగా చరిత్రాత్మకమైన స్వరాజ్ మైదానంలో 20 ఎకరాలలో రూ. 400 కోట్లతో 125 అడుగుల ఎత్తు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారన్నారు. విగ్రహంతో పాటు 3,000 మంది కూర్చునే మల్టీ కన్వెన్షన్ హాల్, ఓపెన్ థియేటర్, లైబ్రరీ, ధ్యానం కోసం ప్రత్యేక హాల్, , గ్రీనరి ఏర్పాటు చేసి అద్భుతమైన కళాఖండంగా ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే దేశంలో ప్రజలు స్వేచ్ఛగా, సమానత్వంగా ఉన్నారని, ప్రపంచంలో అంబేద్కర్ స్థానం ఎంతో గొప్పదని, ఆయన మహోన్నత వ్యక్తి అన్నారు. అంబేద్కర్ అందరివాడు అన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు, అతీతంగా విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, సమాచార శాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగ కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా రాష్ట్ర క్యాబినెట్‌లో ఆమోదించి కేంద్రానికి పంపే విషయంలో ప్రధాన పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ కు బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైసిపి యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి కృతజ్ఞతలు తెలియజేశాం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పస్తం అంజి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

కొలికిపూడి శ్రీనివాసరావుకు సన్మానం

కొలికిపూడి శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి

సంబేపల్లి మండలం గుట్టపల్లె సమీపాన ఉన్న జిఎంసి కల్యాణ మండపం అధినేత మారుతి నాయుడు ఆహ్వానం మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం విచ్చేసిన అమరావతి జెఎసి కన్వీనర్ ,మేధావి కొలికిపూడి శ్రీనివాసరావ్‌ను కలిసి దుశ్శాలువ , పుష్పగుచ్ఛాలతో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో-కన్వీనర్, రామాం జనేయులు, దళిత సంఘాల నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అవ ంరావతిని సాధించుకోవాలన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించే రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని పేర్కొన్నారు బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలన్నారు. అరాచక పాలనకు స్వస్తి పలకాలని రాబోవు రోజుల్లో యువ నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాలని వారు అభిప్రాయపడ్డారు .కార్యక్రమంలో కల్యాణ మండపం యజమానులు, మాజీ సర్పంచ్ గోపాల్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర,దళిత నాయకులు గంగాధర్, వి. వెంకటరమణ ,సురేష్, అమరనాధ, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి 25 ఏళ్లు వెనక్కి : టిడిపి

ప్రజాశక్తి- మదనపల్లి

ప్రతిపక్ష నాయకుడు హోదాలో పాదయాత్ర పేరుతో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కుంభ కర్ణుడిలా తాడేపల్లి ప్యాలస్‌లో ఐదు సంవత్సరాలుగా నిద్రపోతుండడంతో రాష్ట్ర అభివృద్ధి 25 సంవత్సరాలు వెనుకబడిందని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక తీవ్రంగా నష్టపోయారని, ముఖ్యమంత్రిగా అభివృద్ధి చేయడం చేతకాక అరాచకాలకు పాల్పడుతూ రాష్ట్రం వెనుక పాటూతనానికి కారకులు అయ్యారని విమర్శించారు. తన చేస్తున్న దుర్మార్గాలను భరించలేక అధికార పార్టీ చెందిన 40 మంది ఎమ్మెల్యేలు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేసేందుకు తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



శ్రీనివాసులరెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - మదనపల్లి

మార్కెట్ యార్డులో జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేయాలని వైసిపి నాయకులు పవన్‌తేజ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అగ్రికల్చర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తట్టి శ్రీనివాసుల రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌తేజ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా టమాట రైతులకు న్యాయం చేయాలన్నారు. నష్టం రాకుండా చూడాలన్నారు. అనంతరం చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కొండామారి పల్లి సర్పంచ్ ఇస్మాయిల్,సేవానందా ఛాకిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నరసయ్య పాల్గొన్నారు.

కళ తప్పిన సం'క్రాంతి'

వరుస వర్షాభావం..ధరల దరువు
అప్పుల ఊబిలో సామాన్యులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సం'క్రాంతి' కళ తప్పింది. జిల్లాలో గతేడాది ఖరీఫ్, రబీ సీజన్లు వర్షాభావం బారిన పడిన ప్రభావం ప్రతిఫలించింది. ప్రతిరైతూ పండుగకు కనీసం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేయనిదే పండుగ గడవదు. గతేడాది వరుస వర్షా భావాల ప్రభావం కారణంగా విత్తన పడని పరిస్థితి. దీని ప్రభావం గ్రామాల్లో గంగిరెద్దుల కోలాహలం, దూడూ బసవన్నల విన్యాసాలు, హరి దాసుల ఆలాపనలపై పడింది. దీనికితోడు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల నేపథ్యంలో సామాన్యులు కొత్తబట్టల కొనుగోలు మొదలుకుని పిండివంటలు, తినుబండారాల కుదింపునకు దారి తీసింది. ఏతావాతా చెప్పేదేమంటే ముక్కోటి ఏకాదశి తరహాలో సంక్రాంతి పండుగ ఇట్టే గడిచి పోయిందని చెప్పవచ్చు.

జిల్లాలో సంక్రాంతిపై వర్షాభావం ప్రభావం పడింది. 15 ఏళ్లలో ఎన్నడూ ఎరుని రీతిలో ఖరీఫ్, రబీ సీజన్లలో విత్తనం పడకపోవడం ఆందోళనకర పరిణామం. ఫలితంగా జిల్లా వ్యవసాయ రంగాన్ని కుంగదీసింది. దీంతో రైతులు, కౌలురైతులు, రైతు కూలీలు, సామాన్యుల్లో ఆశించిన ఉత్సాహం కొరవడింది. ఫలితంగా పండుగ ఖర్చులు కుదింపు, సంస్కృతి సంప్రదాయాలు, వితరణలపై ప్రభావం పడింది. ఏటా గ్రామీణులు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు, అల్లుళ్లు, ఇతర బంధువు లను పిలుచుకుని కొత్తబట్టలు ధరించి, పిండి వంటల ఘుమఘుమల మధ్య మనోల్లా సంగా గడపడం తెలిసిందే. ఈఏడాది వరుస వర్షాభావాల నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు దరువు వేయడం విస్మయాన్ని కలిగించింది. ప్రతి కుటుం బంపై సగటున రూ.15 నుంచి రూ.20 వేల భారం పడింది. ఉమ్మడి కడప జిల్లాలో సుమారు 8. 25 లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఇందులో పేద, నిరుపేద, సామాన్యుల కుటుంబాలు 7.25 లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఈలెక్కన ప్రతి కుటుంబంపై సగటున కనీసం రూ.10 వేల చొప్పున లెక్కిస్తే సుమారు రూ.70 కోట్ల భారం పడినట్లు తెలుస్తోంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని 51 మండలాల్లోని రైతింట సం క్రాంతి కళ తప్పింది. సాధారణంగా సంక్రాంతికి 15 రోజుల ముందు గ్రామీణుల్లో కొత్త బట్టలు కొనుగోలు చేయడం మొదలుకుని వారం రోజుల ముందు పిండి వంటల తయా రు చేయడం ఆనవాయితీ. పండుగ రోజు రాత్రి నుంచే ముంగిళ్లలో రంగు రంగుల ము గ్గులు, గొబ్బెమ్మలపై గుమ్మడి పూలు పెట్టడం, గంగిరెద్దుల కోలాహలం సరే సరి, హరి దాసుల కీర్తనలు, కాటిపాపర్ల సంచారం, గొబ్బిళ్ల పాటలు వంటి ఇతర సాంస్కృతిక కార్య క్రమాల నిర్వహణ జోరు కని పించేది. ప్రస్తుత సంక్రాంతి పర్వదినంలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల సంఖ్య కనిపించకపోవడం గమనార్హం.

ధరలు విపరీతంగా పెరిగాయి

నిత్యావసర స రుకుల ధరలు విప రీతంగా పెరిగాయి. సంక్రాంతి సందర్భంగా నిత్యా వసర సరుకుల ధరల పెరుగుదలతో ఆర్థికంగా భారం అవుతుంది. కందిబేడలు, చింతపండు, బెల్లం, అలసందలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం రేషన్ సరుకులలో కోత విధిస్తోంది. పండుగ సరుకులు ప్రభుత్వం సరఫరా చేయాలి.

-సుబ్బమ్మ, గృహిణి, చాపాడు.

నిత్యావసరాలు భారమవుతున్నాయి

నిత్యావరసరుకులు రోజు రోజుకూ సామాన్య ప్రజ లకు భారమౌతున్నాయి. వంట నూనె, సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో ప్రభుత్వం పండుగ సరుకులు పంపిణీ చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. వేరుశనగ నూనె కిలో రూ.170కి చేరింది. సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకుల ధరలు భారమౌతున్నాయి.

- ఐశ్వర్య, గృహిణి, సిద్దారెడ్డిపల్లె, చాపాడు

ముగిసిన సంక్రాంతి సంబరాలు

- ఆర్‌టిసి బస్సులు కిటకిట
- తిరుగు ప్రయాణంలో ఉద్యోగులు, విద్యార్థులు

ప్రజాశక్తి - రాయచోటి

బంధువులు, ఆత్మీయుల కలయికతో సంక్రాంతి సంబరాలు మంగళవారం సాయంత్రంతో ముగిశాయి. పెద్ద పెద్ద నగరాలు, పట్టణాల నుంచి ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, కొత్త అల్లుళ్లు, బంధువులందరూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు చేరుకోని తిరిగి ప్రయాణం అవుతున్నారు. చాలామంది గ్రామాలలో ఉండేవారు చదువుల కోసం, ఉద్యోగం కోసం, ఇతర కూలీలు పనుల కోసం అన్నమయ్య జిల్లా నుంచి ఎక్కువమంది తిరుపతి, బెంగళూరు, హైదరాబాదు, విజయవాడ, హైదరాబాదు, చెన్నైతో పాటు పలు ప్రాంతాలలో ఉంటున్నారు. వారందరూ సొంత గ్రామాలకు వచ్చి తిరిగి ప్రయాణం అవుతున్నారు. అందరూ సొంత గ్రామాల్లోని తమ నివాసాలకు సంక్రాంతి పండుగకు వస్తూ ఉంటారు. అ వారం భోగితో ప్రారంభమై మూడు రోజుల పాటు మంగళ వారం కనుమ పండుగ తో ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన సంక్రాంతి పండగకు సరుకులు, కూరగాయలు, బట్టలు దుకాణాలన్నీ సామగ్రి కొనుగోలుతో ఎక్కడ చూసినా పట్టణాలలో దుకాణాలన్నీ కిటకిటలు ఆడాయి.

గ్రామాల్లో గంగిరెద్దుల సందడి

ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికులు

బస్సులు కిటికిట

జిల్లాలోని రాయచోటి, మదనపల్లె పీలేరు. తంబళ్లపల్లె, రాజంపేట డిపోలలో బస్సులన్నీ కిటకిటలాడుతున్నాయి. వేలాదిమంది విద్య ఉపాధి, ఉద్యోగం కోసం హైదరాబాదు, బెంగళూరు, విజయవాడ, తిరుపతి, చెన్నై తదితర నగరాల నుంచి సంక్రాంతికి సొంత గ్రామాలకు రావడంతో ఆర్టీసీ బస్సులన్ని కిటకిటలాడుతున్నాయి. అన్నమయ్య జిల్లాలో 30 ప్రత్యేక బస్సులను అధికారులు నడుపుతున్నారు. ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా నడుపుతున్నారు.

కొత్త అల్లుళ్లతో సందడి : ఏడారి వివాహం చేసుకున్న వారందరూ వివాహమైన తర్వాత వచ్చే పెద్ద పండగ సంక్రాంతి కావడంతో అల్లుళ్ళందరూ సాంప్రదాయ పద్ధతిగా వస్తుంటారు. దీంతో గ్రామంలో కొత్త అలుళ్ల సందడి నెలకొంది. గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల ఆట పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ముగ్గుల పోటీలు, క్రికెట్, రంగవల్లులు, టెంకాయ, బండరాయి, కోడిపందేలు, పంట వార్పులు ఇతర ఆటలతో గ్రామీణ ప్రాంతాలన్నీ నూతన ఉత్సాహంతో ముగిశాయి.

క్రీడతో మానసిక ఉల్లాసం : 'సుగవాసి'

ప్రజాశక్తి- రాయచోటి

క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని అబ్బవరం గ్రామం ఇందుకూరుపల్లెలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌కు అయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరైన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అందరూ స్నేహభావంతో, ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినందుకు కార్యనిర్వహకులను అభినందించారు. క్రీడా పోటీలలో విజేతలకు విన్నర్స్ అంజి టీమ్‌కు రూ.20 వేలు, రన్నర్స్ నక్కవాండ్లపల్లె టీమ్‌కు రూ.10 వేలు చొప్పున నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రవీంద్రనాయుడు, బాలకృష్ణ నాయుడు, సుబ్బయ్య నాయుడు, ఆంజనేయులు నాయుడు, మేస్త్రి రమణ, అంజి, సురేష్, బాలాజీ, గురప్ప పాల్గొన్నారు.

రాయచోటి : క్రికెట్ విజేత జట్టుకు నగదు బహుమతి అందిస్తున్న ప్రసాద్‌బాబు

గాలివీడు : క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగు తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండల కేంద్రం గాలివీడులో సోమవారం ఓపెన్ కోర్ట్ షటిల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రస్తుత జీవన విధానంలో క్రీడలు అలవాటు చేసుకోవాలని అన్నారు. క్రీడ లతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని, క్రీడాకారుల మధ్య స్నేహ భావం కూడా పెంపొందుతుందన్నారు.షటిల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్‌ను ప్రశాంత వాతావరణంలో జరిపించినందుకు కార్యనిర్వహకలను అభినందించారు. విజేతలకు ద్వారకనాథ్‌రెడ్డి ఆర్థిక సహకారంతో సంయు క్తంగా విజేత జట్టుకు, రన్నర్స్ జట్టు షీల్డు నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, రామచంద్రారెడ్డి, జిడ్డు రమేష్ పాల్గొన్నారు.

గాలివీడు : విజేత జట్టుకు ట్రోఫీ అందిస్తున్న టిడిపి నాయకులు

గ్రామస్తులకు చెక్కును అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండలంలోని గాదెల వెంకట రామాపురం పంచాయతీలో రామాలయం నిర్మాణానికి మక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత తనయుడు మక్కా సాయివికాస్‌రెడ్డి రూ.50వేల చెక్కును గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా నిరీక్షించి ఉన్నామని ఆలయ నిర్మాణానికి తన వంతు సాయంగా సాయి కాన్‌రెడ్డి యాభై వేల రూపాయలు అందించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో గాదెల వెంకటపురం సర్పంచ్ కాణిపాకం సుబ్బలక్ష్మమ్మ, సుబ్బయ్య, గోల్లెండ భాస్కర, చిన్నయ్య ,సుబ్బా రాయుడు, సంచిమండలం ప్రదీప్ పాల్గొన్నారు.

సమాజ సేవే 'యంగ్ ఇండియా' ధ్యేయం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నరేష్‌కు కుట్టు మిషన్‌ను అందిస్తున్న సంస్థ సభ్యులు

సమాజ సేవే యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ధ్యేయం అని ఆ సంస్థ వ్యవస్థాపకుడు రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఆవిర్భావం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. తుమ్మలకుంటలో దుర్గి నరేష్ గత 10సంవత్సరాల నుంచి టైలరింగ్ చేస్తూ జీవనం చేస్తూ ఉండగా ప్రమాదంలో అతని బంక్,టైలరింగ్ మిషన్, దాదాపు రూ.1.5లక్షల నష్టం వాటిల్లిందని అన్నారు. యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ గమనించి దుర్గి నరేష్‌కు కుట్టు మిషన్‌ను అందించినట్లు తెలిపారు. కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ మునిరెడ్డి, సచివాలయం కన్వీనర్ తగాది శ్రీనివాసులు, యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ టీం సభ్యులు శ్రీనివాసులు, భాస్కర్, నరేష్, అశోక్, సతీష్, సూరి, చిన్నా ,సుదర్శన్ పాల్గొన్నారు.

సినిమా థియేటర్ వద్ద ఆందోళన చేస్తున్న సినీ ప్రేక్షకులు

'గంటా' సంక్రాంతి సినిమా అట్టర్ ఫ్లాప్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి నేత గంటా నరహరి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా సినిమా ప్రదర్శన చేయాలని ఊరు-వాడ మైకుల్లో ప్రచారం చేసి సినీ ప్రియులను ఊరించి చివరకు వారికి నిరాశే మిగిల్చారని ప్రజలు నిట్టూర్పు విడుస్తున్నారు. ముందురోజే తెలిసినవారికి, పరిచయం ఉన్నవారికి, ఒకే వర్గానికి చెందినవారికి మాత్రమే టికెట్లు ఇచ్చారని సినీ ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాది మంది సినీ ప్రియులు థియేటర్ల వద్ద ఆందోళనకు దిగారు. ఉదయం ఆట కాకపోతే మధ్యాహ్నం ఆట కైనా టికెట్లు లభిస్తాయని గంటల తరబడి థియేటర్ల వద్ద వేచి చూసినప్పటికీ మధ్యాహ్నం, సాయంత్రం ఆటల టికెట్లు కూడా అయిపోయాయని చెప్పడంతో ప్రజల్లో అసహనం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న నిర్వాహకులను, శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిలిచి ఉన్న పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఉచిత సినిమాలు కాకుండా టికెట్లు విక్రయించి ఉంటే డబ్బు పోయినా పుట్ల తాము కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా సినిమా చూసేవారమని అన్నారు. టిడిపి అభిమానులు సైతం ఇలాంటి కార్యక్రమాల వల్ల పార్టీ పటిష్టతకు భంగం కలుగుతుందని అన్నారు. ఇకనైనా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు తలపెట్టి జనాదరణ, అభిప్రాయాన్ని ఆకట్టుకోవాలని, సూచించారు. ఇలాంటి రాజకీయాలతో పార్టీ ప్రతిష్ట దిగ జార్చు కూడదని టిడిపి అభిమానులు చర్చించుకుంటున్నారు.

20న తల నీలాల వేలం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మల్లయ్య కొండపై ఈనెల 20న శనివారం ఉదయం 11 గంటలకు దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన భక్తుల తలనీలాల సేకరణ పూజా సామాగ్రి విక్రయించు హక్కు, వాహనముల పార్కింగ్ హక్కు కల్పించేందుకు మల్లయ్య కొండపై బహిరంగ వేలం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కెజిఆర్ మల్లీ రెడ్డి, ఇఒ రమణ లు ఒక ప్రకటనలో తెలిపారు. తలనీలాల సేకరణ హక్కు వాహనముల పార్కింగ్, వేలంపాటలో పాట దారుడు లక్ష రూపాయలు ధరావత్తు రుసుము చెల్లించవలెను. గౌరమ్మ గుడి వద్ద పూజా సామగ్రి అమ్ముకునే హక్కు వెలుగు మల్లప్ప. కొండపై టెంకాయలు, పూజా సామాగ్రి కూల్ డ్రింక్‌షాప్‌లు వివిధ రకాల అంగళ్లు పెట్టుకునే హక్కు పాటదారులు రూ.50వేలు ధరావత్తు రుసుం చెల్లించాలని అన్నారు. వీరన్న గుహ వద్ద పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు పొందుటకు పాటదారుడు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

విశ్రాంత తహశీల్దార్ కుర్రి వెంకటేష్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు బెస్తవారిపల్లె డాక్టర్ కుర్రి శంకర్ కోడలు , గుంటూరు మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ విజయలక్ష్మి ఇతర వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేశారు. వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందించారు. రెండు దశా బ్దాలకుపైగా సొంత ఊరిని, జన్మభూమిని మర్చిపోకుండా ఉచిత వైద్య శిబి రాలు ఏర్పాటు చేస్తున్న డాక్టర్ శంకర్ కుటుంబ సభ్యులను గ్రామ స్తులు అభినందించారు. ఈ దాదాపు 200 మంది రోగులు చికిత్సలు పొందారు. కార్య క్రమంలో ఎపి విభిన్న ప్రతి భావంతుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వేముల మండల విభిన్నప్రతిభావంతుల సంఘం నాయకులు శివరామిరెడ్డి, దొండ్లవాగు లక్ష్మీనారాయణరెడ్డి, వైసిపి యూత్ లీడర్ ప్రదీప్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పనిచేయాలని టిడిపి జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మంగళవారం ఎర్రగుంట్ల మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా ఈ ప్రాంతం కమలాపురం విచ్చేస్తున్న సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకాలని కోరారు. చంద్రబాబు నాయుడు పాల్గొను రా కదలి రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి జయరామిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-కలకడ

సంక్రాంతి సంబరాలను వాడవాడలా ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అల్లుళ్ల సందడితో గ్రామాలలో సంబరాలను చేసుకోవడం ఆనవాయితీ. ఈ క్రమంలోనే పండుగను వర్తిస్తదితో నిర్వహించుకుని పూజలు నిర్వహించారు. క్రమములోనే గ్రామీణ ప్రాంతాల్లో పశువులను ఆ రంగులతో కొమ్ముల అలంకరించి రంగులంగుల పేపర్లతో ప్రత్యేకంగా అలంకరించి సంబరాల అంబరాన్ని అంటే ఎలా నిర్వహించారు. **తంబళ్లపల్లి:** మండలంలో కనుమ పండుగ సంబరాలను కమనీయంగా జరుపుకున్నారు. ఎద్దులు పాడి ఆవులను అలంకరించి గ్రామ సరిహద్దులో వెలసిన కాటమరాజు వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్ల కుప్పను వెలిగించి వెలుతురులో యువత కేరింతలు కొడుతూ పశువులను బెదిరించి సంతోషాన్ని పంచుకున్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని అనంతంపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని కనుమ పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలకు భారీ ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది. విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి విజయ వెండి, రెండవ బహుమతి పి. శైలజ పట్టుచీర, మూడో బహుమతి శివప్రసాద్ భార్య కి ప్రధాన చేయడం జరిగింది. పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకి బహుమతిని ప్రధానం చేశారు. సంతో షాల నడుమ సంక్రాంతి పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని మహిళలు పేర్కొన్నారు. కార్యక్రమంలో శివ ప్రకాష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, మధుకర్‌రెడ్డి గ్రామ స్తులు పాల్గొన్నారు. **నందలూరు :** మండలంలోని చెయ్యేరు (బహుధానది)లో కనుమ పండుగ సందర్భంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలోని కుమ్మ రపల్లి, ఇసుకపల్లి ప్రజల ఆధ్వర్యంలో గుండు మల్లికార్జున రెడ్డి, ఆనాల మధు యాదవ్ ఆర్గనైజింగ్‌లో నిర్వహించిన ఈ

పీలేరులో చిట్లాకుప్పకు నిప్పు పెట్టి సంబరాలు చేసుకుంటున్న ప్రజలు

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఇసుకలో జోడెద్దుల బండ్లు పోటీలలో గెలుపొందిన అరవపల్లికి చెందిన మస్తాన్‌కు మొదటి బహుమతిగా సోఫా సెట్‌ను, నందలూరుకు చెందిన హరికి రెండో బహుమతిగా మిక్సీని, కుమ్మరపల్లికి చెందిన సుధాకర్ రెడ్డికి మూడవ భామతిగా గ్యాస్ స్టవ్, నందలూరు, కుమ్మరి పల్లికి చెందిన సుబ్బరాయుడు, బాబుకు సంయుక్తంగా నాలుగో బహు మతిగా బకెట్ సెట్, డైనింగ్ టేబుల్ ను ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమ తులను అందజేశారు. అనంతరము చిన్న పిల్లలకు డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ఐదు మందికి బహుమ తులను, మరో ఐదు మందికి కన్సో లేషన్ బహుమతులను ప్రదానం చేశారు. మనమందరం కలిసి గెలిపించుకుం దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, జడ్పిటిసి గడికోట వెంకటసుబ్బారెడ్డి, అరిగే మణి, నల్ల తిమ్మాయపల్లె సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి, అరిగెల సౌమిత్రి చంద్రనాథ్, ఇవ్వ మధురాజు, బాపన పల్లె రామకృష, మున్నా, ఉమ్మడి అవినాష్‌రెడ్డి, పాల్గొన్నారు. **పీలేరు :** పట్టణంతో పాటు పరిసర గ్రామాల రైతులు కనుమ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో కనువిందుగా జరుపుకున్నారు. వ స్థానిక కామాటంవారిపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన చిట్లాకుప్ప దగ్గరకి రైతులు తమ వశువులను తరలించారు. దానికి ముందుగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు గాలిపటాల పోటీలు, రెండు విభాగాల్లో మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి విజేతలకు, అలాగే ఆరోగ్య పరంగా సౌష్టవంగా ఉన్న పశువులకు కూడా పోటీలు నిర్వహించి పంచాయతీ సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, వైసిపి మండల కార్యదర్శి ఎస్ఎల్‌వి సంజీవయ్య చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా కార్యక్రమ ధర్మకర్త కెంపుల శ్రీనివాసమూర్తి కాటమరాజుకు ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి చిట్లాకుప్పకు నిప్పు పెట్టారు. పండుగను పీలేరు పట్టణంతో పాటు పరిసర గ్రామాలు, మండల వరిధిలోని అనేక చోట్ల రైతులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆసక్తిగా ఆచరించారు. పట్టణంలోని శ్రీనాథపురం కాలనీలో పోతం శెట్టి కుటుంబీకులు ఆధ్వర్యంలో తరాలుగా వస్తున్న పశువుల పండుగను సంప్రదాయ బద్ధంగా ఈ ఏడు కూడా నిర్వహించారు.

పీలేరు :ప్రత్యేక అలంకరణలో ప్రథమ బహుమతి అందుకున్న ఆవు

పుల్లంపేట : ముగ్గుల పోటీల్లో మహిళలు

దోస సాగులో రైతులు నిమగ్నం

సరస్వతిపేట వద్ద సాగు చేస్తున్న దోస పంట

ప్రజాశక్తి - చాపాడు

నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు దోస సాగులో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా చాపాడు, మైదుకూరు, ఖాజీపేట మండలాల్లో దోస సాగును రైతులు చేపడుతున్నారు. సాధారణ రకంతోపాటు, జ్యూస్ రకం దోసకాయలను అధికంగా సాగు చేస్తున్నారు. చాపాడు మండల పరిధిలో అయ్యవారిపల్లి, రామదాసుపురం, సీతంపల్లె, సీతారామపురం, చియ్యపాడు, మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో సరస్వతిపేట, చుట్టుపక్కల ఖాజీపేట మండల పరిధిలో బక్కాయపల్లి, గుంటూరు కొట్టాల , నడిపెన్న కొట్టాలు, భూమాయపల్లి గ్రామాల పరిధిలో దోస సాగును చేపడుతున్నారు. గత ఏడాది సాగు చేసి నిలువ చేసిన విత్తనాలు, కంపెనీ ప్యాకెట్ విత్తనాలు సాగు చేస్తున్నారు. ప్యాకెట్ రూ.1,300 వెచ్చించి కొనుగోలు చేసి సాగు చేస్తున్నారు. ఎకరాకు రెండు ప్యాకెట్లు వినియోగిస్తున్నారు. అలాగే సాగుతో పాటు ఎరువులు వినియోగిస్తున్నారు. కాడి ఎద్దులకు, ఎరువులకు ఈ ఏడాది అధికంగా ఖర్చు అవుతోందని రైతులు పేర్కొంటున్నారు. ఎకరాకు రూ.12 వేలకు పైగా ఖర్చు అవుతుందని చెబుతున్నారు. నియోజకవర్గ పరిధిలో వెయ్యి ఎకరాల వరకు దోస సాగు చేపట్టేందుకు రైతులు ఏర్పాట్లు చేపడుతున్నారు. వారం పది రోజుల్లో సాగు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమేరకు పొలాల్లో దుక్కులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

స్వెటర్లు అందిస్తున్న దాతలు

విభిన్నప్రతిభావంతులకు స్వెటర్లు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

తొండూరు మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన ఓబులరెడ్డి రామచంద్రారెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు ఓబుల్‌రెడ్డి, సాయిభరత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని విభిన్నప్రతిభావంతుల కమ్యూనిటీ భవనంలో మంగళవారం స్వెటర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో రామ చంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, వైసిపి యూత్ నాయకుడు ప్రదీప్‌రెడ్డి, పోరెడ్డి జస్వంత్‌రెడ్డి (నానీ), చింతలజూటూరు గోవిందరెడ్డి, అజయ్‌రెడ్డి, యోహాన్, మహి, కార్తీక్, మిత్రులు పాల్గొన్నారు

నేత్రదానంతో మరొకరికి చూపు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

తొండూరు మండలం మల్లెల గ్రామానికి చెందిన అంకిరెడ్డి అశ్వర్థమ్మ మంగళవారం మృతి చెందడంతో ఆమె కుమారుడు ఈశ్వర్‌రెడ్డి, కుమార్తెలు ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి, మహేశ్వసుమిత్ర, కోడలు జానకిదేవి నేత్రదానానికి అంగీకరించారు. ఆ మేరకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇచ్చారు. టెక్నీషియన్ హరీష్‌తో కలిసి గ్రామంలోని మృతురాలి స్వగృహంలో ఆమె పార్థివదేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మట్టిలో కలిసిపోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వంతో బాధపడే వారికి చూపు ఇవ్వవచ్చన్నారు. మరణించిన తర్వాత కూడా ఈ లోకాన్ని చూసే బృహత్తర కార్యానికి ప్రతి ఒక్కరు నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కుటుంబంలోని వ్యక్తి లేదా సన్ని హితులు మరణిస్తే 99665 09364, 70932 04537కు సమా చారమివ్వాలన్నారు.

కార్నియాలను అందజేస్తున్న కుటుంబ సభ్యులు

రచయిత బొమ్మిశెట్టికి చిత్రపటం బహూకరణ

మైదుకూరు : మైదుకూరు పట్టణానికి చెందిన రచయిత, హిస్టోరియన్ బొమ్మిశెట్టి రమేష్‌కు తన ఛాయా చిత్రాన్ని చిత్రకారుడు కైపు బాల రాజు(బాలు) మంగళవారం రచయిత నివాసంలో బహూకరించారు. రచయితగా, శాసన పరిశోధకుడిగా, చరిత్ర కారుడుగా పేరుపొందిన బొమ్మిశెట్టి రమేష్ ఛాయాచిత్రాన్ని గీసి కనుమ పండుగ సందర్భంగా బాలు తనకు అందజేశారని రమేష్ వివరించారు. చరిత్రకు సంబంధించిన మరిన్ని ఛాయాచిత్రాలను వేస్తున్నట్లు బాలు తనకు చెప్పారని రచయిత తెలిపారు. చరిత్రను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. దానికోసం తన వంతు కృషి చేస్తున్నట్లు రచయిత ఈ సందర్భంగా తెలిపారు.

చర్చి నిర్మాణానికి ఎంపీ విరాళం

ఖాజీపేట : మండల పరిధిలోని కూనవారిపల్లె పంచాయతీ దళితవాడలో నూతనంగా నిర్మించనున్న చర్చి నిర్మాణానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రూ.2లక్షలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి ఆ కాలనీవాసులకు మంగళవారం అందజేశారు. చర్చి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమన సుబ్బారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లి సర్పంచ్ రామయ్య మృతి

బ్రహ్మంగారిమఠం : సోమిరెడ్డిపల్లె సర్పంచ్ రామయ్య అనారోగ్యంతో మంగళవారం బెంగళూరులోని హాస్పిటల్‌లో మృతి చెందారు. మండలంలోని సోమిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ సర్పంచ్ రామ య్య. ఆయన ఆర్మీలో పనిచేసి రిటైర్మెంట్ అయిన తర్వాత సర్పంచ్‌గా పోటీ చేసి గెలిచారు. తన దేశసేవలో నేర్చుకున్న సేవా దృక్పథాన్ని పాటిస్తూ ఉదారత, సేవాభావాలను సర్పంచ్ పదవిలో ఉండి పేద ప్రజలకు అందించారు. సర్పంచ్ రామయ్య అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరపాలని ఆయన అభి మానులు, గ్రామపంచాయతీ ప్రజలు, నరసన్నపల్లె గ్రామస్తులు కోరుతున్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్ :శిల్పారామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం కనుమ పండుగ సందర్భంగా శిల్పా రామంలో ఒక్క ఛాన్స్ ప్రోమో రిలీజ్ కార్యక్రమం, కామెడీ స్కిట్స్, డ్యాన్స్ ప్రోగ్రాం ప్రేక్షకులను ఎంతగానో అలరించాయని శిల్పారామం పరిపాలన అధి కారి సుధాకర్ పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలు అట్ట హాసంగా ముగిశాయి. కార్యక్రమంలో రామాపురం దర్శకుడు హేమారెడ్డి, సారథి మూవీ దర్శకుడు జకార్తా రమేష్, మా ఊరి సినిమా పులివెందుల మహేష్, నృత్య శిక్షకులు శర్వన్, నంద, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న యువత

డిఎస్‌పి నుంచి రివార్డులు అందుకున్న పోలీసులు

పోలీసులకు రివార్డులు

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడ పోలీస్ స్టేషన్‌లో ఉన్న పోలీసు సిబ్బందిని రాయచోటి డిఎస్‌పి మహబూబ్‌బాషా అభినందనలు తెలిపారు. గత ఏడాది డిసెంబర్‌లో బంగారు దొంగతనం చేసిన వారిని పట్టుకుని వారి వద్ద నుండి 268 గ్రాములు బంగారం కైవసం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. ఈ నెలలో 71 గ్రాముల బంగారం దొంగలించిన వారిని పట్టుకుని వారి వద్ద నుంచి బంగారు స్వాధీనం చేసుకొని ప్రజల మన్ననలు పొందారు. నిందితులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను డిఎస్‌పి అభినందించి రివార్డులను అందించారు. రివార్డులు అందుకున్న వారిలో ఎపై తిప్పే స్వామి, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ హరిబాబు, తాతయ్య, ముత్యాలు, కరుణాకర, హెూంగార్డు రమేష్ తెలిపారు.

డ్రైవర్లపై కఠిన ఆంక్షలు అన్యాయం

ప్రజాశక్తి-కలికిరి

రోడ్డు భద్రత పేరుతో వాహన డ్రైవర్లపై కఠినమైన ఆంక్షలు అమలు చేయడం అన్యాయమని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మోహిద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రతుకు తెరువు కోసం డ్రైవర్ వృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తున్న అమాయక డ్రైవర్లపై కేంద్రం కఠినమైన ఆంక్షలు విధించడం సరికాదని అన్నారు. మొదట వారికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి, డ్రైవర్లకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తూ వారికి అండగా నిలవాలని అన్నారు. ప్రస్తుతం వాహనాల రద్దీ ఎక్కువగా అవడంతో ఎక్కడ చూసినా ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు భద్రతపై పోలీసులు ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాఠ్య పుస్తకాల్లో ప్రవేశపెట్టి విద్యార్థి దశ నుంచి విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు.

మల్లయ్యకొండ ఆలయ సన్నిధిలోన్యాయమూర్తులు

మల్లయ్యకొండ అభివృద్ధిపై ప్రశంసలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మల్లయ్య కొండపై ఆలయ పునర్నిర్మాణం, తారు రోడ్డు ఏర్పాటు, పలు ఆలయాల పునర్నిర్మాణపు పనులు చేపట్టడానికి చేసిన కృషి ప్రశంసనీయమని న్యాయమూర్తి దంపతులు ప్రశంసించారు. మండలంలోని కోసవారిపల్లెకు చెందిన రాజంపేట సీనియర్ న్యాయమూర్తి పి.కేశవరెడ్డి, కడపకోర్టు న్యాయమూర్తి భార్గవి దంపతులు సోమవారం మల్లయ్య కొండను సందర్శించారు. ఆలయ పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలో న్యాయమూర్తి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు.మల్లయ్య కొండయ్యపై చేపడుతున్న అభివృద్ధిని చూసి ప్రశంసించారు.

పేద ప్రజలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపిపి

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి- పుల్లంపేట

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మేరకు మండలఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పేదవారికి చీరల పంపిణీ చేశారు. ఈ సదర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని పేదవారికి ప్రతి ఏటా సంక్రాంతి రోజున చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు చీరల పంపిణీ అనంతరం వచ్చిన అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని పేదవారు దాదాపు వందలాదిమంది ప్రజలకి చీరలు పంపిణీ చేయడం జరిగింది. పేదవారికి చీరల పంపిణీ నిర్వహించడం పట్ల మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ లీడర్ ముద్దా రామసుబ్బారెడ్డి, కొల్లం యస్పాల్ రెడ్డి, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, ఎర్రబోలు శివకుమార్ రెడ్డి మండల ప్రజలు పాల్గొనడం జరిగింది.

విందు భోజనం ఏర్పాటు

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

మండలంలోని ప్రజలు సంక్రాంతి పండుగను చాలా వైభవంగా నిర్వహించుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మంగళవారం కనుమ పండుగ రోజూ హిందూ ముస్లిం సోదరులకు పసందైన భోజన ఏర్పాట్లు చేశామన్నారు. తన ఆహ్వానమును స్వీకరించి విందుకు హాజరైన పట్టణ ప్రజలకు, సర్పంచ్‌కు తజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి బొజ్జరోషన్న, మాజీ సర్పంచులు బాష, ఇమామ్ హుస్సేన్, మాజీ ఎంపిటిసి లేత్ మిషన్ షరీఫ్, పట్టణ అధ్యక్షుడు మస్తాన్, ప్రొఫెసర్ భాష, మొగల్ చిన్న, మహబూబ్ బాషా, గంగా పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నలుగురు కోడిపందేం రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

కోడిపందేం రాయుళ్ల అరెస్టును చూపుతున్న పోలీసులు

నలుగురు కోడిపందేం రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకటే శ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాటిమీదపల్లె గ్రామంలో కోడి పందేం నిర్వహిస్తున్న సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడులు చేశామని తెలిపారు. ఈదాడులు కోడి పందేలకు పాల్పడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఆరు కోళ్లు, రెండు కత్తులు, రూ.5110లు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.